# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow


పేజీలు 12

గురువారం, 12 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సచివాలయంలో 'ఫేషియల్' హాజరు

### నేటి నుంచి అమలుకు సీఎస్ ఆదేశాలు..



హైదరాబాద్: రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం అమల్లోకి రానుంది. సచివాలయ అధికారులు, ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గురువారం నుంచి తమ అటెండెన్స్‌ను ఫేషియల్ రికగ్నిషన్ విధానంలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఈ మేరకు ఆమె మంగళవారం సచివాలయంలోని అన్ని శాఖల కార్యదర్శులకు లేఖలు రాశారు.



# చాటింపుతో సర్వే

- పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక
- 14న ప్రజాప్రతినిధుల సంక్షేమ హాస్టళ్ల సందర్శన
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబర్ 11:** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా ఉంటుందని, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని రాష్ట్ర హౌసింగ్, రెవన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, గ్రూప్ మెస్ చార్జీల పెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. ఇండ్ల కోసం 80 లక్షల దరఖాస్తులు అందాయని, వాటి పరిశీలన ప్రక్రియ ఈనెల 31 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. దరఖాస్తులపై ఇంటింటికి వెళ్లి సర్వే వివరా లను ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి 500 మందికి ఒక ఉద్యోగి (సర్వేయర్)ని నియమించుకోవాలని, సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులనూ భాగస్వాములను – 2వ పేజీలో



## పాలమూరు, కల్వకుర్తి, బీమా పనులు చేపట్టాలి

### అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 11:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3లో కెనాల్ సవరణ అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాజెక్టులపై మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి, సమీక్ష నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి ప్యాకేజీ-3కి సంబంధించి గతంలో స్టేట్ లెవెల్ స్టాండింగ్ కమిటీ రూ.728.88 కోట్లకు ఆమోదించిందని అధికారులు ప్రస్తావించగా.. సవరణ అంచనాలకు పరిపాలన అనుమతి పొందడానికి వీలుగా ప్రభుత్వానికి ఫైలును పంపించాలని మంత్రి ఉత్తమ్ నిర్దేశించారు. భీమా ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ 27, 19తో కెనాల్‌లో పూడికతీతతో పాటు కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-28 పూడిక తీత పనులను చేపట్టాలని ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలని నిర్దేశించారు.

## 2035లోగా భారత్ అంతరిక్ష కేంద్రం

### 2040 నాటికి చంద్రుడిపై కాలు మోపడమే లక్ష్యం

### 2026లోగా అంతరిక్షంలోకి మన వ్యోమగామి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** త్వరలోనే భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది. 2035లోగా సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించేందుకు భారత్ ప్రణాళికలు రచించిందని, 'భారత్ అంతరిక్ష కేంద్రం'గా దానిని పిలవనున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. 2035లోపు ఈ కేంద్రం తన పనిని ప్రారంభించేలా కృషి చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. అంతేకాకుండా 2040లోపు చంద్రుడిపై కాలుమోపాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా, రష్యా, జపాన్, కెనడా వంటి దేశాలకు సొంత స్పేస్ స్టేషన్లు ఉండగా.. భారత్ ప్రస్తుతం

– మిగతా 2వ పేజీలో

## ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ

### ఇప్పటికే పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా నిలిచింది: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### న్యూజెర్సీ ఇన్నోవేషన్స్ ఇన్‌స్టిట్యూట్‌తో టీ-హబ్ ఒప్పందం

**హైదరాబాద్, డిసెంబరు 11:** తెలంగాణను ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మార్చడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. కృత్రిమ మేధ, జీవశాస్త్రాలు, టెక్నాలజీ రంగాల్లో దిగ్గజ సంస్థలను ఆకర్షించడం ద్వారా ఇప్పటికే పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా నిలిచిందని తెలిపారు. టీ-హబ్ ఫౌండేషన్ న్యూజెర్సీ ఇన్నోవేషన్స్ ఇన్‌స్టిట్యూట్, న్యూజెర్సీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలతో వాణిజ్య, సాంకేతిక ఆవిష్కరణల భాగస్వామ్యంపై అవగాహన – 2వ పేజీలో

# చల్లారిన మంచు సెగలు

- పోలీసుల జోక్యంతో అంతా గప్‌చుప్
- ఇంకా ఆసుపత్రిలోనే మోహన్‌బాబు
- రాచకొండ సీపీ ముందు హాజరైన విష్ణు, మనోజ్
- గొడవలకు వెళ్లనని సీపీకి మనోజ్ రూ. లక్ష బాండ్ పేపర్ పూచీకత్తు



**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 11 /మహేశ్వరం:** సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవ రాచకొండ సీపీ సుధీర్‌బాబు జోక్యంతో కాస్త చల్లారినట్టు కనిపిస్తోంది. బుధవారం ఉద యం 10:30 గంటలకు తన కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని మంచు మోహన్‌బాబుతో పాటు ఆయన కుమారులు విష్ణు, మనోజ్‌లకు రాచకొండ సీపీ అదనపు మేజిస్ట్రేట్ హోదాలో నోటీసులు జారీ చేయడం.. అనంతరం మోహన్‌బాబు ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. కాగా, బుధవారం నేరెడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ సుధీర్‌బాబు కార్యాలయంలో మంచు విష్ణు, మనోజ్‌లు వేర్వేరుగా హాజరై తమ వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోహన్‌బాబు పోలీసుల ముందు విచారణకు మినహాయింపు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించడంతో.. విచారణకు మినహాయింపు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది.

### మా నాన్న దేవుడు: మంచు మనోజ్

బుధవారం ఉదయం రాచకొండ కమిషరేట్ కార్యాలయానికి విచారణ కోసం వెళ్లడా నికి జల్‌పల్లి ఇంట్లో నుంచి మంచు మనోజ్ ఒక్కడే బయటకు వచ్చాడు. ఈ సమయంలో జర్నలిస్టులు మోహన్‌బాబు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో మనోజ్ మీడియా పాయింట్ వద్దకు వచ్చి మాట్లాడారు. జర్నలిస్టులకు పూర్తి మద్దతు తెలిపారు. మీకు ఏ కష్టం వచ్చినా నాకు నేరుగా

## ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా నిర్బంధం

- గ్యారెంటీలకు దిక్కులేదు..
- 420 హామీలకు పత్తాలేదు..
- మేం పేదల బతుకులు మార్చాం..
- పేర్లు మార్చే పనిపెట్టుకోలేదు
- మేం తలుచుకుంటే రాజీవ్‌గాంధీ పేర్లు, ఇందిరమ్మ విగ్రహాలు ఉండేవా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌కి బహిరంగ లేఖ




**హైదరాబాద్, డిసెంబర్ 11:** 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటివరకు ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు.. 420 హామీలు. మేం పదేళ్లు తెలంగాణను పాలించాం. మేం పేర్లు మార్చే పనిపెట్టుకోలేదు. పేదల బతుకులు మార్చాం. మేం తలుచుకుంటే రాజీవ్‌గాంధీ పేర్లు, ఇందిరమ్మ విగ్రహాలు ఉండేవా? కాంగ్రెస్ పాలన తెలంగాణ అస్తిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రం గం వరకు అన్నీ సంక్షోభంలో కూరుకుపోయాయి. మీ సమక్షంలోనూ కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. ఇప్పుడు మీరు కూడా పత్తా లేరు. మీ పార్టీకి తెలంగాణపై రవ్వంత బాధ్యత లేదు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి బహిరంగ బహిరంగ లేఖ రాశారు. లేఖ పూర్తి పూరం ఇలా.. – మిగతా 2వ పేజీలో

# హైదరాబాద్ టాప్ 4

### దేశీయ టూరిస్టులను ఆకర్షించడంలో సత్తా

**హైదరాబాద్, డిసెంబర్ 11:** దేశీయ టూరిస్టులను ఆకర్షి స్తున్న నగరాల్లో హైదరాబాద్ సత్తా చాటింది. 6.89 శాతంతో దేశంలో నాలుగో స్థానంలో నిలిచింది. తాజాగా కేంద్ర పర్యాటక శాఖ జనవరి నివేదికలో ఈ విషయం వెల్లడించింది. ఒక్క ఆగస్టు నెలలో పర్యాటకులను ఆకర్షించిన నగరాల జాబితాలో హైదరా బాద్ నాలుగో స్థానంలో నిలిచింది. జనవరి నివేదికలో మాత్రం టాప్ లో నిలిచింది. రాష్ట్ర రాజధానికి వస్తున్న వారిలో మహిళలు 36.29 శాతం, పురుషులు 63.71 శాతం మంది ఉన్నట్లు ఈ నివేదిక కేంద్రం వెల్లడించింది.



**వినోదం కోసం..:** హైదరాబాద్‌కు వస్తున్న వారిలో సెలవు రోజుల్లో వినోదం కోసం వచ్చేవారే ఎక్కువమంది ఉన్నట్లు నివేదిక చెప్తోంది. జనవరిఆగస్టు మధ్య 42.1% మంది వినోదం కోసమే నగరానికి వచ్చారు. ఇతర దేశాల్లో ఉంటున్న నగరవాసులు దాదాపు 35.1 శాతం మంది, వ్యాపారం, వృత్తి నిమిత్తం వచ్చినవారు 14.7 శాతం మంది ఉన్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన వారు 3.8 శాతం మంది, చదువు కోసం 2.5 శాతం మంది, మిగతావారు ఇతర పనుల నిమిత్తం వచ్చినట్లు కేంద్ర పర్యాటక శాఖ చెప్పింది.

### 1.65 లక్షల మంది పెరిగారు..

2023లో ఆగస్టు నెలలో దేశీయంగా పర్యటించిన పర్యాటకులు 25.35 లక్షల మంది ఉంటే.. 2024లో 27.01 మందికి పెరి గారు. అంటే గతేడాదితో పోలిస్తే.. ఈ సంఖ్య 1.65 లక్షలు ఎక్కువ. ఇదే సమయంలో 2023 జనవరి-ఆగస్టు మధ్యకాలంలో దేశీయ పర్యాటకుల సంఖ్య 1.83 కోట్లు ఉంటే, ఈ ఏడాది 2కోట్లకు పైగా పెరిగారు.

# చాటింపుతో సర్వే

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. సర్వేకు ముందు రోజే గ్రామాల్లో చాటింపు వేయించాలని సూచించారు. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకో వచ్చున్నారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాల న్నా రు. సర్వేపై నిరంతరం కలెక్టర్ల పర్యవేక్షణ ఉండాలని, సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రి య అని స్పష్టం చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు నిర్మించబోతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒ క్కసారైనా వసతి గృహాల్లో మెస్ చార్జీలు పెరగలేన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏ డాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచామని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యా ప్తంగా 7.65 లక్షల మంది విద్యార్థులకు మంచి భోజనం అందుతున్నదని కొనియాడారు. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేయాలని సూ చించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలన్నారు. ఈనెల 14న మం త్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు స్థానిక సంక్షేమ హాస్టళ్లను సందర్శిస్తారని, అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భో జనం చేస్తారని ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో 99.09 శాతం సామాజిక సర్వే పూర్తయింద న్నారు. 1.16 కోట్ల కుటుంబాలకు గాను ఎ న్యూమటర్లు 1.12 కోట్ల కుటుంబా లను సర్వే చేశారని స్పష్టం చేశారు. ఈనెల 13లోపు సా మాజిక సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. 15, 16వ తేదీల్లో జరిగే గ్రూప్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రతిభావంతులను ప్రోత్సహించడం ద్వారా భారతీయ అమెరికన్లు, వృత్తి నిపుణులకు న్యూజెర్సీ మంచి అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

**స్కిల్స్ వర్సిటీలో నాస్కామ్ భాగస్వామి కావాలి..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో నాస్కామ్ భాగస్వామి కావాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. బుధవారం సచివాలయంలో తనను కలిసిన నాస్కామ్ అధ్యక్షుడు రాజేశ్ నంబియార్‌తో పలు అంశాలపై చర్చించారు. కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఐటీ ఉద్యోగులకు, ఇంజనీరింగ్ పట్టభద్రులకు శిక్షణ ఇవ్వడంలో నాస్కామ్ కీలక పాత్ర పోషించాలని చెప్పారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని, కొత్త సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు నాస్కామ్ తన పలుకుబడిని ఉపయోగించాలని కోరారు. రానున్న కొద్ది సంవత్సరాల్లో తెలంగాణ ఐటీ రంగం దేశంలోనే అగ్రగామిగా మారుతుందని శ్రీధర్‌బాబు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇక్కడ ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐటీ అనుకూల వాతావరణం కల్పించామని తెలిపారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్..

**అధిష్ఠానానికి ప్రగతి నివేదిక! మంత్రివర్గ విస్తరణపైనా చర్చించే చాన్స్**

**పెండింగ్ నిధులపై కేంద్రానికి వినతిపత్రాలు**

**హైదరాబాద్, డిసెంబరు 11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఏడాది పాలనలో సాధించిన రాష్ట్ర ప్రగతిపై ఆయన కాంగ్రెస్ అధిష్ఠానానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు తెలిసింది. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో చర్చలు జరిపిన రేవంత్.. ఈ మేరకు సమగ్ర నివేదికను రూపొందించినట్లు సమాచారం. బుధవారం బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎంకు విమానాశ్రయంలో ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు గోవింద్‌సింగ్, సీఎల్పీ నేత తికారం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్‌లు ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుకల అనంతరం అక్కడి నుంచే గురువారం ఢిల్లీ చేరుకోనున్న రేవంత్.. ప్రగతి నివేదికలో భాగంగా గ్యారెంటీల అమలుతో పాటు రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ తదితర పథకాల అమలు, కులగణన.. తదితర అంశాలను అధిష్ఠానానికి వివరించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మంత్రివర్గ విస్తరణపైనా అధిష్ఠానం పెద్దలతో చర్చించే అవకాశమున్నట్లు చెబుతున్నారు.

**కేంద్ర మంత్రులనూ కలవనున్న సీఎం..:** ఢిల్లీ పర్యటనలో పెండింగ్ నిధులపై కేంద్ర మంత్రులనూ రేవంత్ కలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టితో పాటుగా ఆయా కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపైన కేంద్ర పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి కేటాయించిన కోటా నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు సమాచారం.

# ఇక కాలేజీల పర్యటన

**కళాశాల విద్యపై విద్యాకమిషన్ అధ్యయనం**

**క్షేత్రస్థాయిలోని సమస్యలపై నివేదిక రూపకల్పన**

**ఆ తర్వాత ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్న కమిషన్**




**హైదరాబాద్, డిసెంబర్11:** కేజీ టు పీజీ విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకొచ్చేందుకు తెలంగాణ విద్యా కమిషన్ కృషిచేస్తోంది. పాఠశాల విద్య, కళాశాల విద్య, సాంకేతిక విద్యలోని సమస్యలపై దృష్టిసారించింది. విద్యా భివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేయనుంది. ఈక్రమంలోనే ఒక్కో అంశంపై ఓ నివేదికను రూపొందించే పనిలో పడింది. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తోంది. ఇప్పటికే పాఠశాల విద్యపై రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలను జిల్లాల వారీగా పరిశీలిం చింది. ఈనెల 7తో ఆ పర్యటనలు ముగిశాయి. బడుల్లోని సమస్య లను తెలుసుకు నేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యానిపుణులతో సమావేశాలు నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకుంది. మూడునాలుగు రోజుల్లో ప్రభుత్వానికి కమిషన్ నివేదికను సమర్పించనున్నది. స్కూళ్లలో ఇటీవల మధ్యాహ్నా భోజనం ఫుడ్ పాయిజన్ ఘటనలు చాలా చోటుచేసుకోవడంతో వాటిని పరిష్కరించేలా పలు సిఫార్సులనూ ప్రభుత్వానికి చేయనుంది.

# చల్లారిన మంచు సెగలు

(మొదటి పేజీ తరువాయి)

లేదా ఫోన్‌లో మాట్లాడినా సహకరిస్తానన్నారు. ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదన్నారు. మీడియా మిత్రులపై జరిగిన దాడిలో మా నాన్న తరఫున నేను క్షమాపణ చెప్తున్నానని అన్నారు. నా కోసం వచ్చిన మీకు ఇలా జరగడం బాధగా ఉందన్నారు. నేను ఏనాడు ఇంట్లో డబ్బు కానీ, ఆస్తి కానీ అడగలేదన్నారు. నా కాళ్లపై నేను నిలబడ్డాను అని పేర్కొన్నారు. మా నాన్న దేవుడు.. ఇలా ఉండేవారు కాదన్నారు. ఈ నాన్న మా నాన్న కాదన్నారు. వివాదంలోకి తన భార్యతోపాటు ఏడు నెలల కూతురిని కూడా లాగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రేమించిన అమ్మాయిని పెండ్లి చేసుకోవడానికి పోరాడానని, దాంట్లో తప్పేముందన్నారు. చంద్రగిరిలో అందరూ తెలిసిన వారే, బంధువులు ఉన్నారని, విద్యాలయంలో అవకతవకలు జరిగాయని తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించమని చెబితే తనను శత్రువుగా చూస్తున్నారన్నారు. వ్యాపారంలో చాలా విషయాల్లో అవకతవకలు జరుగుతున్న విషయం సరిగ్గా నాన్నకు తెలియదన్నారు. 'మా అన్న విష్ణును వినయ్ ట్రాప్ చేశారు. నాన్న దృష్టిలో నన్ను చెడ్డవాడిగా చిత్రీకరిస్తున్నారు. నాకు అండగా నిలిచిన అమ్మను కూడా దూరం చేస్తున్నారు. మా ఇంట్లో వాళ్లు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం చేశాను. ఎన్ని సినిమాలు చేయమంటే అన్ని సినిమాలు చేశాను. మా అన్న కంపెనీలో పనిచేశాను. పాటలతో పాటు రికార్డింగ్‌లు, ఫైటర్‌గా, డైరెక్టర్‌గా కూడా చేశానన్నారు. అయిన ఏనాడు ఒక్క పైసా ఆశించ లేదు' అంటూ కంటతడి పెట్టారు. 'ఇంట్లో ఎన్ని జరిగిన మౌనంగా ఉన్నాను. ఈ రోజు ప్రశ్నిస్తే శత్రువుగా కనిపిస్తున్నాను. ఈ రోజు నా భార్య, పిల్లల కోసం నిలబడకపోతే రేపు పెద్దయ్యాక నా కొడుకు, కూతురుకు ఏం సమాధానం చెప్పాలి. నేడు వేరే వాళ్ల కడుపు కొట్టి పిల్లల మొహం చూడలేను. ఆ కూడు నా పిల్లలకు పెట్టలేను. మా నాన్న, అమ్మ అలా నన్ను పెంచలేదు. మా అమ్మ ఆసుపత్రిలో చేరలేదు. డాక్టర్లకు చూపించుకొని మా అన్న ఇంటికి వెళ్లిపోయింది. నా భార్యకు అమ్మ అయినా.. నాన్న అయినా నేనే. తను కూడా తన కాళ్లపై నిలబడి వ్యాపారం చేసుకుంటున్నది. మా స్నేహితుల సహాయంతో కొంత డబ్బు అప్పు చేసి లాక్‌డౌన్ సమయంలో పెట్టుబడులు పెట్టి బొమ్మల తయారు కంపెనీ పెట్టుకున్నాం. మా నాన్న భుజాల మీద గన్ను పెట్టి నన్ను కాల్చే ప్రయత్నం చేస్తున్నారు'. వినయ్‌కి, మా అన్నకి సాయంత్రం ప్రెస్‌మీట్ పెట్టి మొత్తం వివరాలు అందిస్తాను అన్నారు. ముందుగా ఇంట్లో సీసీ కెమెరాలు మాయం చేసిన దొంగలను పట్టుకుంటే అన్ని విషయాలు బయటకు వస్తాయని మనోజ్ సంచలన వ్యాఖ్య లు చేశారు. అనంతరం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు బయలుదేరారు. అయి తే సాయంత్రం కమిషనరేట్ నుంచి తిరిగి వచ్చిన మనోజ్ నేరుగా జల్‌పల్లి ఇంట్లోకి వెళ్లిపోయారు. జల్‌పల్లి ఇంట్లో భార్య మౌనిక, పిల్లలతో పాటు మనోజ్ మాత్రమే ఉన్నారు.

> **'శాంతి' అంటూ మంచు లక్ష్మి పోస్ట్**
>
> ప్రస్తుతం మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సోమవా రం హైదరాబాద్‌కు వచ్చి తిరిగి ముంబై కి వెళ్లిపోయిన మంచు లక్ష్మి తాజాగా బుధవారం ఇన్ స్టా గ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. తన కుమార్తె చిరునవ్వులు చిందిస్తోన్న ఓ వీడియో షేర్ చేసిన ఆమె 'శాంతి' అని క్యాప్షన్ పెట్టారు.

**సీపీ ముందు హాజరైన మంచు మనోజ్..**

గత ఐదు రోజులుగా మంచు కుటుంబంలో జరుగుతున్న పరి ణామాల నేపథ్యం లో పోలీసులు ఇచ్చిన నోటీసులతో మనోజ్ బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ ముందు విచారణకు హాజరయ్యారు. కమిషనర్ సుధీర్‌బాబు ఆయ నను గంటన్న రపాటు ప్రశ్నించి వివరణ తీసుకున్నాడు. ఆస్తుల గొడవలు ఉంటే కుటుంబంలో పరిష్కరించుకోవా లని, బయటకొచ్చి ఘర్షణలకు దిగితే సీరియస్ యాక్షన్ తప్ప దని మనోజ్‌ను సీపీ హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో తనంతట తాను గొడవలకు దిగనని, తన తరఫున ఎలాంటి గొడవ జరగదని సీపీకి రూ. లక్ష బాండ్ పేపర్‌ను మనోజ్ రాసిచ్చారు.

**మోహన్‌బాబుకు బీపీ..**

మోహన్‌బాబు మంగళవారం రాత్రి గచ్చిబౌలిలోని కాంటి నెంటల్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తూ తాజాగా ఆసుపత్రి బృందం ఒక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఒళ్లు నొప్పులు, ఆందోళన వంటి కారణాలతో ఆయన ఆసుపత్రిలో చేరారని పేర్కొంది. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు కంటి దిగువభాగంలో గాయమైనట్లు గుర్తించమన్నారు. అదేవిధంగా బీపీ ఎక్కువగా ఉందని.. గుండె కొట్టుకోవడంలో హెచ్చు తగ్గులు ఉన్నాయని వైద్యులు గుర్తించారు. కోలుకోవడానికి మరింత సమయం పడుతుందని కాంటినెంటల్ ఆసుపత్రి చైర్మన్ గురు ఎన్ రెడ్డి వివరించారు.

**మమ్మల్ని అమితంగా ప్రేమించడమే నాన్న చేసిన తప్పు: మంచు విష్ణు**

గొడవలపై మొదటిసారిగా విష్ణు స్పందించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మాది ఉమ్మడి కుటుంబం. మేము కలిసిమెలిసి ఉంటామని అనుకున్నా. దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. ఈ వివాదం మా మనసులను ఎంతో బాధపెడుతోంది. ఈ సమస్య పరిష్కారం అవుతుందని భావిస్తున్నా. మమ్మల్ని విపరీతంగా ప్రేమించడమే నాన్న చేసిన తప్పు. ప్రతీ కుటుంబంలో నూ ఇలాంటి గొడవలు ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని సెన్సేషన్ చేయొద్దు. ఇది నా రిక్వెస్ట్. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకెళ్లడం కరెక్టే కానీ, కొంతమంది హద్దు మీరి వ్యవహరిస్తున్నారు. మా అమ్మ కూడా ఆసుపత్రిలో చేరారు. ఇంటికి పెద్ద కుమారుడిగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో నాన్నకు గాయాలయ్యాయి. కన్నప్ప సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం లాస్‌ఏంజెల్స్ లో ఉన్నప్పుడు మా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయని నాకు ఫోన్ వచ్చింది. అన్నీ అక్కడే వదిలేసి వెంటనే వచ్చేశాను. అన్నింటికంటే కుటుంబం ముఖ్యం. నిన్న ఉదయాన్నే హైదరాబాద్‌కు వచ్చా. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. నేను ఊర్లో లేని 4 రోజు ల్లో ఇదంతా జరిగిపోయింది. మంగళవారం జరిగిన గొడవలో ఒక రిపోర్టర్‌కు గాయాలయ్యాయి. అది దురదృష్టకరం. ఉద్దేశపూర్వకం గా మేము ఎవరినీ బాధ పెట్టాలనుకోలేదు. నమస్కారం చేసుకుంటూనే నాన్న మీడియా ముందుకు వచ్చారు. ముఖంపై మైక్ పెట్టగానే క్షణికావేశంలో ఆయన దాడి చేశారు.

# ఏటా ఉత్తమ లెజిస్లేచర్ అవార్డు

**ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది**

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల శిక్షణా కార్యక్రమం ప్రారంభం సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరం**




**హైదరాబాద్, డిసెంబరు 11:** ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు తరహాలో శాసనసభలో అత్యుత్తమ ప్రతిభ కనబ ర్చిన సభ్యునికి 'ఉత్తమ లెజిస్లేచర్' అవార్డును ఇచ్చే అం శాన్ని పరిశీలిస్తున్నట్లు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీహెచ్ఆర్‌డీఐ)లో బుధవారం ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీల శిక్షణా కార్యక్రమాన్ని(లెజిస్లేచర్ ఓరియం టేషన్) ప్రసాద్‌కుమార్‌తో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లా డుతూ.. శాసనసభ వ్యవహారాలపై సభ్యులకు పూర్తి అవగాహన ఉంటేనే.. సభలో వారు అర్థవంతంగా మాట్లాడగలుగుతారని చెప్పారు. గడిచిన పదేళ్లలో ఎప్పుడు కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇలాంటి శిక్షణా కార్య క్రమం జరగలేదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేల్లో 57 మంది కొత్తగా ఎన్నికైన వారే ఉన్నారని, వారు ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వం రావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటుగా 65 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై ఆదిలాబాద్ నుంచి అలం పూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నెముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన పా లన మీది. రైతు రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవస రమైతే తూతూ మంత్రంగా మాఫీ చేసి చేతులు దులుపుకు న్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఉసూరుమనిపించారు. అనేక సమస్యలతో ఏడాదిలో 620 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా అప్రతిహతంగా పెట్టు బడి సాయం కొనసాగింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బ్రేకులు పడ్డాయి. పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమేనని సరిపెట్టింది.

**గంగలో కలిసిన హామీలు..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఏడాది పాలనలో భర్తీ చేసిన ఉద్యోగాలు 12,527 మాత్రమే. యువతకు మీరు మరో 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉన్నారు. యువతకు ఇస్తామన్న రూ.10 లక్షల వడ్డీ లేని రుణాల సంగతమైంది? మీరు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిరుద్యోగులతో ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. హామీలు నెరవేర్చలేని మోసం లో మీరు కూడా భాగస్వాములయ్యారు. ప్రతి మహిళ కు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తారని హామీ ఇచ్చారు. ఆ హామీ నీటమూటగానే మిగిలింది. ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని బీరాలు పలికారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్ష న్లు 4 వేలకు పెంచుతామని, దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు ఇస్తామన్నారు. ఆ హామీలన్నీ గంగ పాలయ్యాయి.

**హైడ్రా పేరిట హంగామా..**

'రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరిట హంగామా సృష్టించింది. మూసీ సుందరీకరణ పేరిట లక్షన్నర కోట్ల లూటీకి రంగం సిద్ధమైంది. నాడు ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న మా తెలంగాణ ఇప్పుడు ప్రజలపాలిట జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా మా వద్దకే వస్తున్నారు.

**అల్లుడి ఫార్మా కోసం..**

అల్లుడి కోసం ఫార్మా కంపెనీ, అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో రైతుల భూములను బలవంతంగా లాక్కునే కుట్ర చేశారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఈ విషయాన్ని ఎండగట్టారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రానికి తెరపైకి తెచ్చింది.

**తెలంగాణ తల్లి స్వరూపాన్ని అవమానించి..**

ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం హేయం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మేం తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పేర్లు మార్చే పనిపెట్టుకోలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు. ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపారు.

**కవి సిధారెడ్డి సాహసోపేత నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబర్ 11:** రాష్ట్రప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి, ఆమె చేతిలో బతుకమ్మను తొలగించినందుకు నిరసనగా కవి నందిని సిధారెడ్డి సన్మానోత్సవాన్ని తిరస్కరించడం సాహసోపేతమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. బుధవారం ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సిధారెడ్డి నిర్ణయం ప్రతి తెలంగాణవాసికి గర్వకారణమన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేలా ఆయన నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.



# హామీలను విస్మరిస్తే ఊరుకోం

**ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏమైంది?**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, డిసెంబర్ 11:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌తోపాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో బుధవారం కలిసి స్థానికసంస్థల్లో రిజర్వేషన్ల పెంపుపై బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలుపై కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలులో తాత్సా రం చేయొద్దని సూచించారు. కులవృత్తులకు ప్రభుత్వం కనీస మద్దతు ఇవ్వడం లేదని మండిపడ్డారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ కేజీబీవీలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారనే వార్త ఆందోళన కలిగించిందని కవిత అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవం త్‌రెడ్డి తక్షణమే సంక్షేమ పాఠశాలలను సందర్శించాల న్నారు. సమీక్ష చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# 2035లోగా భారత్ అంతరిక్ష కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశాల సరసన చేరనుంది. సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోవడమే కాకుండా 2040 వరకు చంద్రుడి మీద కాలుపెట్టేలా ప్రయ త్నాలు ముమ్మరం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన విషయాలను కూడా మంత్రి వెల్లడించారు. 2024 చివర లేదా 2026 మొదట్లో గగన్‌యాన్ ద్వారా అంతరిక్షంలోకి మొదటి భారతీయ వ్యోమగామి వెళ్లనున్నట్లు తెలిపారు. మానవులను సముద్రమ ట్టానికి 6వేల అడుగుల లోతులోకి పంపే సముద్రయాన్ మిషన్ గురించి కూడా వివరించారు. ఈ మిషన్ ద్వారా సముద్రాల తీరు తెన్నులను గురించి అందులో ఉన్న వనరులను గురించి అధ్యయనం చేసేం దుకు వీలుపడుతుం దన్నారు. ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. ఇది భారతదేశపు మొదటి మానవసహిత సముద్ర అన్వేషణ మిషన్ అని వెల్లడించారు. మోదీ ప్రభుత్వ హయాంలో అంతరిక్ష పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.

# సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో లేకుంటే తెలంగాణ రాక పోయేది

## మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నాయకుడు రాంచందర్ రావు

సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సుష్మా స్వరాజ్ పార్లమెంట్ లో లేకుంటే తెలంగాణ నే రాక పోయేదని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నాయకుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 6అబద్దాలు, 66 మోసాలు సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆద్వర్యంలో జరిగిన బహిరంగ సభలో రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ వాళ్లు, కేసీఆర్ తెచ్చాడని బీఆర్ఎస్ వాళ్ళు చెప్పుకుంటున్నారని తెలిపారు. కానీ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందడం కోసం సుష్మా స్వరాజ్ చేసిన పూర్తి మద్దతు వలననే తెలంగాణ సాకరమయ్యిందని అన్నారు. రెండు సార్లు బీఆర్ఎస్ కు, ఒక సారి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చి ప్రజలు మోసపోయారని కానీ మార్పు కావాలంటే ఈ సారి ఏ ఎన్నికలు వచ్చిన



బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 66 మోసాలు చేసిందని, కేవలం ఒక్క సంవత్సరంలోనే ఇంత వ్యతిరేకత ఎదుర్కొంటున్న ప్రభుత్వం ఇదని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, రవి ప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి, కృష్ణ మూర్తి, ప్రభు గుప్తా, హరి, రాజేశ్వర్ రావు, మేకల కీర్తి, శ్యామ్ సుందర్, రాము వర్మ, శారదా మల్లేష్, హనుమంథ్ ముదిరాజ్, భాస్కర్ గిరి, కన్నాభిరాం, ప్రకాష్ గౌడ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థికి తృతీయ బహుమతి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 వాయిస్ టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థి బాక్సింగ్ లో తృతీయ బహుమతి సాధించాడాని ప్రిన్సిపాల్ అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన పోటీలు డిసెంబర్ 3 మరియు 4 తేదీలలో నిజాం కళాశాల బాక్సింగ్ హాల్లో నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతుల ప్రధానం చేశారు. 80 కేజీల విభాగంలో జరిగిన బాక్సింగ్ పోటీలలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థి నేనావత్ బలరాం పాల్గొని తృతీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పోటీలలో విజయం సాధించి కళాశాలకు పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. పల్లెలలో ప్రతిభ కలిగిన ఆణిముత్యాలు విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడలలో రాణించడానికి వారందరిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థిని ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఇ. నర్సింగరావును ప్రత్యేకంగా అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సురేష్ అధ్యాపకులు డాక్టర్ శంకర్, హృదయ రాజు, శ్రీకృష్ణ మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు బలరాంకు అభినందనలు తెలియజేశారు.

## మీడియాపై దాడిని ఖండించిన ఓయూ జర్నలిస్టులు, ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన

### మద్దతు తెలిపిన ఓయూ జేఏసీ




సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన మీడియాపై దాడిని ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు ఖండించారు. ఈ మేరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన తెలిపారు. జర్నలిస్టులపై దాడికి ఓయూ జేఏసీ నాయకులు మద్దతు తెలిపుతూ నిరసనలో పాల్గొన్నారు. టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు పై మా అసోసియేషన్ తో పాటు పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఎసిపి కి ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు, ఓయూ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ నిరసనలో ఓయూ జేఏసీ నాయకులు జంపాల రాజేష్, బీమ్ రావు నరసింహ, ఉస్మానియా యూనివర్సిటీ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు తిరుమల్ రెడ్డి,అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, కోశాధికారి నరసింహ రాజు, ఉపాధ్యాక్షుడు గణేష్, విశ్వం గౌడ్, కిరణ్ గౌడ్, ఫణీంద్ర చారి, మహేందర్, రాజు, వినయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వశక్తితో ఎదగాలి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్11 వాయిస్ టుడే: యువతరం స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొని స్వశక్తితో ఎదగాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో శ్రీ మల్లిఖార్జున వీల్స్ సెంటరును బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం రూపురేఖలు ఐదేండ్లలో సమూలంగా మారిపోయాయని, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని అన్నారు. బిడిఎల్, వైట్ గోల్డ్ తదితర సంస్థలు పూర్తిస్థాయిలో పనిచేసేటప్పటికీ రెండువేల కుటుంబాలు కొత్తగా వస్తాయని, వ్యాపారపరంగా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చెప్పారు. ఇక్కడి యువత స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఇబ్రహీంపట్నం బిజినెస్ సెంటరుగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, కాంగ్రెస్ నాయకులు కప్పరి చందు, బర్ల జగదీష్, మాజీ సర్పంచులు చిలుకల యాదగిరి, కొంగర బీరప్ప, సొసైటీ వైస్ చైర్మెన్ సామ రవీందర్ రెడ్డి, ప్రొప్రైటర్లు సిద్దాల బిట్టు, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నిట్టు జగదీష్, వీరయ్య, జనార్దన్ రెడ్డి, గుజ్జ యాదగిరి, అచ్చన్న కృష్ణ, కోడూరి మహేందర్, శేఖర్, నర్సింహ్మా, పోలిశెట్టి శివ, గార్లపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహం పున: ప్రతిష్టాపన



సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ పరిధిలోని మోండామార్కెట్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయంలో అక్టోబర్ 13 ఆదివారం రోజు రాత్రి సమయంలో అమ్మవారి విగ్రహాన్ని కొందరు దుండగులు పూర్తిగా ధ్వంసం చేసిన నేపథ్యంలో సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో దేవత విగ్రహాన్ని పునర్ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై అమ్మ వారి విగ్రహాన్ని వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల విశ్వాసం కాపాడే లా మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, దేవాలయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేవాలయాలకు విద్రోహం జరిగినప్పుడు అందరం కలిసి ఎదుర్కోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.




## సీఎం 2024 కప్ ప్రారంభం

### ప్రారంభించిన - మేయర్ అజయ్ యాదవ్



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 11 బోడుప్పల్ : రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ - 2024 బుధవారం బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కమీషనర్, కార్పొరేటర్లు చీరాల నర్సింహా, బింగి జంగయ్య యాదవ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, గురాల వెంకటేష్, జయ రాములు, కృపా సాగర్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేయర్ అమర్ సింగ్



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 11 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు కుమారుడు వివాహ వేడుకలలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విచక్షణ రహితంగా యువకులపై దాడి

### ఇన్ స్టాలో అసభ్యకర మెసేజ్ వల్లే దాడి ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 వాయిస్ టుడే: ఇన్ స్టాగ్రామ్ లో ఆసభ్యకరమైన మేసెజులు పెట్టారనే ఆరోపణలతో ఇద్దరి యుకులను చితకబాధిన కుటుంబ సభ్యులు. పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి నాగన్ పల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత ఫోటో మార్ఫింగ్ చేసి ఇన్ స్టాగ్రామ్ లో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పోస్ట్ చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అసభ్యకరమైన మెసేజ్ చేయడం వల్ల ఇబ్బందులకు గురైన మహిళ కుటుంబ సభ్యులు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఫోటో మార్ఫింగ్ కు పాల్పడ్డ ఇద్దరు యువకులను విచక్షణ రహితంగా చితకబాదారు. దీంతో స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలో పడి ఉన్న యువకులను వాళ్ల కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నంలోని ఆస్పత్రికి తరలించారు. దీంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఎవరో చేసిన ఆరోపణలకు ఇంతటి దారుణానికి పాల్పడడం దారుణమని యువకుల కుటుంబ సభ్యులు మండిపడ్డారు.



# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే దీక్షలు

**ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**
**18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాం**
**అంకితభావంతో విద్యాశాఖలో విధులు**
**కాంట్రాక్ట్ ను రద్దుచేసి రెగ్యులర్ చేయాలి**
**భావితరాలకు బాటలు వేసేది విద్య**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 వాయిస్ టుడే: రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయం ముందు తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రిలే నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రిలే నిరసన దీక్షలు చేపట్టామని తెలిపారు. విద్యాశాఖ- సమగ్ర శిక్షా అభియాన్ లో అంకిత భావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. భావితరాలు బంగారు బాటలు వేసేది విద్యా అయినప్పటికీ అదే శాఖలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. విద్యాశాఖలో సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. అంతే కాకుండా ఈ సమగ్ర శిక్షలో బెస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు వ్రాత పరీక్షల ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటి ద్వారా ఇంటర్వ్యూలలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా ఎంపికై విద్య శాఖలో కొనసాగుతున్నామని అన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తిస్తామని చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి సంవత్సర కాలం గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీ నెరవేర్చడం లేదని వాపోయారు. సర్వ శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు ఉద్యోగస్తులుగా ఉన్న తమని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలంటూ డిమాండ్ చేశారు.18 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగస్తుల కొనసాగుతున్నామని గత ప్రభుత్వంలో పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తిస్తామని వెట్టిచాకిరీ చేయిస్తున్నారని మండిపడ్డారు. తమ డిమాండ్లను తెలపడానికి కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు విధానానికి తొలగించి తమని పర్మినెంట్ చేసే వరకు తమ రిలే నిరసన దీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ, లక్ష్మి, లక్ష్మణ్, సంపత్ కుమార్, పలువురు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 12 డిసెంబరు 2024



## మహా దేవి మాత విగ్రహ ప్రతీష్టా మహోత్సవంలో ప్రత్యేక పూజలు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి : డిసెంబర్ 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాగ్అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతీష్టా మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, డిసెంబర్ 11(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ లీగల్ సెల్ కోఆర్డినేటర్ నడిగడ్డ నాగేంద్రబాబు మూసాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ పండుగ సూర్య ఆహ్వానం మేరకు ఎల్. ఎన్ కన్వెన్షన్ హాల్ సంగారెడ్డి జిల్లా( కంది)లో జరిగిన వివాహ వేడుకలలు వైభవోపేతంగా జరిగింది. ఈ మేరకు అకూకట్ పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని నూతన వధూవరులు మనీషా, రోహిత్ లను ఆశీర్వదించిరు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కాకుమాను లక్ష్మణరావు, భోగాది వెంకటేశ్వరరావు, వాసుదేవరావు (అడ్వకేట్ ), అడబాల షణ్ముఖ , భరత్ గౌడ్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా కస్తూరి సతీష్

### తొలిసారి బ్యాలెట్ ద్వారా అధ్యక్షున్ని ఎన్నుకున్న నాయి బ్రాహ్మణులు

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12: గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణ సంగం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం నాడు ఎల్. బి నగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్ లో హడ్ హక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాలెట్ ద్వారా నిర్వహించారు. అధ్యక్ష పీఠానికి ముగ్గురు సభ్యులు పోటీపడగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు జరిగిన ఓటింగ్ లో 730 ఓట్లు పోల్ అవడం జరిగింది. ఇందులో కస్తూరి సతీష్ కు 388, మామిడాల బాలకృష్ణ కు 240, మేడిపల్లి కర్ణాకర్ 66, ఓట్లు పడగా 148 ఓట్ల అధిక్యంతో సమీప ప్రత్యర్థి మామిడాల బాలు పై కస్తూరి సతీష్ విజయన్ని సాధించారు.

ఈ ఎన్నికల కార్యక్రమన్ని నిర్వహించిన సభ్యులు కొడెపాక రాజేందర్, మేడిపల్లి దశరథం,నాగరాజు, మధు, వేణు తదితరుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత నడుమ సాగిన ఈ ఎన్నికలలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా కస్తూరి సతీష్ గెలుపొందినట్లు సభ్యులు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నలుమూలల నుండి నాయి బ్రాహ్మణ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నటుడు మోహన్ బాబు ను అరెస్ట్ చేయాలి

జర్నలిస్ట్ సంఘాల డిమాండ్ తొర్రూరు, డిసెంబర్ 11 వాయిస్ టుడే: సినీ నటుడు మంచు మోహన్ బాబు తన కుటుంబంలో జరిగిన తగాదా వ్యవహారం లో వార్త కవరేజ్ కు వెళ్లిన ఒక ఛానల్ విలేకరి పై ప్రత్యక్ష దాడికి పాల్పడిన నటుడు మోహన్ బాబు ను తక్షణమే అరెస్ట్ చేయాలనికోరుతూ తొర్రూర్ పట్టణం లో బుధవారం అమర వీరుల స్తూపం సెంటర్ వద్ద పట్టణం లోని పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. టి యూ డబ్ల్యూ జే (ఐ జే యూ )జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, జిల్లా జర్నలిస్ట్ నాయకులు నాగపూరి అశోక్, దేవరకొండ కృష్ణప్రసాద్, వినోద్ రెడ్డి పంతం సురేందర్ లు మాట్లాడుతూ ఇటీవల జర్నలిస్ట్ లపై ఎదో కారణం తో దాడులు జరుగుతున్నాయని, దీనితో జర్నలిస్ట్ లకు రక్షణ కరువైందని, రక్షణ చట్టం తీసుకురావాలన్నారు.జర్నలిస్ట్ లు ప్రజాస్వామ్యం లో,ప్రజలకు ప్రభుత్వాలకు వారధులని, అలాంటి వారిపై ఒక సెలబ్రేటీ దాడికి పాల్పటం పట్ల ప్రతి ఒక్కరు ఖండించి జర్నలిస్ట్ లకు మద్దతుగా నిలబడా లన్నారు. ఈ కార్యక్రమం లో మీడియా, ప్రింట్ జర్నలిస్ట్ లు బిజ్జాల వెంకట్ రమణ,ఇమ్మడి రాంబాబు, నారాయణ రాజు,బందు శ్రీధర్,సంతోష్, శ్రీకాంత్, కిరణ్ సాంబాశివ, సిరికొండ విక్రమ్,ఎం డి అమిర్ , వేల్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లేజిస్లేచర్ ఒరియెంటెషన్ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ అరికెపుడి గాంధీ

హైదరాబాద్‌బీ డిసెంబర్ 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు లేజిస్లేచర్ ఒరియెంటెషన్ ప్రోగ్రాంను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిప్యూటీ చైర్మన్బండ ప్రకాష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా" నరసింహా చార్యులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధి పదవి అనేది మహోన్నత పదవి. అందరికీ ఈ పదవి దక్కదు. అదృష్టం ఉన్న వారికి మాత్రమే దక్కుతుంది. గత పది సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఇలాంటి ఒరియెంటెషన్ కార్యక్రమాలను నిర్వహించలేదు. నేటి ప్రభుత్వ హయాంలో నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గెలిచిన తరువాత ప్రమాణస్వీకారం రోజునే ఐడి కార్డ్ తో పాటు రూల్స్ అండ్ రెగులేషన్స్ పుస్తకాలు ఇస్తాం కానీ వాటిని ఎవరు కూడా చదవడం లేదు. లేజిస్లేచర్ కు సంబంధించిన పుస్తకాలు తప్పకుండా చదవాలి . ఇప్పుడు ఉన్న 119 ఎమ్మెల్యేల్లో 57 మంది నూతనంగా ఎన్నికైన వారే ఉన్నారు. వారందరూ ఖచ్చితంగా ఈ ప్రోగ్రాం ను సద్వినియోగం చేసుకోవాలి ఉంది. ఎంబీబీఎస్ చదివితే డాక్టరు అవుతారు ఇంజనీరింగ్ చదివితే ఇంజనీర్ అవుతారు అలాగే ప్రజల మనస్సు చదివితేనే ప్రజా ప్రతినిధులం అవుతాం. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలతో మమేకం అయ్యి ఉంటేనే భవిష్యత్ లో గెలుస్తారు. ప్రస్తుతం ఎన్నికల ఖర్చు కూడా విపరీతంగా పెరిగింది. సమాజానికి మంచిది కాదు. అతి సామాన్యుడు కూడా పోటీ చేసే విధంగా ఉండాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు రావడం సహజం కానీ, ఆ విమర్శలకు భయపడకుండా ప్రతివిమర్శతో ముందుకు వెళ్ళాలి . చట్ట సభలను ఎన్ని రోజులు అయినా నడిపించడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో చట్ట సభలది క్రియాశీల పాత్ర అని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలను రూపొందించాల్సిన బాధ్యత శాసన సభ్యులపై ఉంటుంది. చట్టాల రూపకల్పనతో పాటుగా అనంతరం వాటి అమలు తీరు, ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయని కూడా చర్చించాల్సిన అవసరం ఉంటుంది. శాసన సభ్యులు



ప్రజలకు జవాబుదారిగా ఉండాలి. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తుంటారు, చర్చించుకుంటారు. సమావేశాలు ప్రత్యక్ష ప్రసారం జరుగుతుండడంతో సభ్యులు ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకు సులభంగా తెలిసిపోతుంది. గతంలో శాసనసభ సమావేశాల సమయంలో సినిమాలు రిలీజ్ వాయిదా వేసుకున్న చరిత్ర ఉన్నది. శాసనసభ వ్యవహారాలపై సభ్యులకు పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే సభ్యులు సభలో అర్థవంతంగా మాట్లాడుతారు. నూతన సభ్యులతో పాటుగా సభ్యులందరికి ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో సీనియర్ సభ్యులు శాసనసభలో మాట్లాడుతున్నప్పుడు నూతన సభ్యులకు ఇన్స్పిరేషన్ గా ఉండేది. రోశయ్య, రజీబ్ అలీ, బోడేపూడి వెంకటేశ్వరరావు, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఓంకార్, వైయస్ రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్రా రాఘవ రెడ్డి వంటి వారు గొప్ప వక్తలుగా పేరు తెచ్చుకున్నారు. సభలో మాట్లాడడానికి సమాచారం, వాగ్ధాటితో పాటుగా సభా వ్యవహారాలు, నిబంధనలపై అవగాహన ఉండాలి. ముఖ్యంగా జీరో అవర్, కొశ్చన్ అవర్, రిజల్యూషన్స్, అడ్జర్న్ మెంట్ మెన్షన్స్, పాసింగ్ ఆఫ్ బిల్స్, పాసింగ్ ఆఫ్ బడ్జెట్, సభ్యుల గౌరవ మరియు మర్యాదలు, ప్రోటోకాల్, వ్యవహారాలు వంటి ముఖ్యమైన కార్యకలాపాలపై సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన ఉండాలి. ఢిల్లీకి చెందిన పీఆర్సీ ఇన్స్టిట్యూట్ కు దేశంలోని లేజిస్లేచర్ వ్యవస్థలు, వ్యవహారాలపై పూర్తి స్థాయి పట్టు ఉన్నది. సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ ఉన్నారు. ఈ సంస్థ వారు దేశంలోని వివిధ రాష్ట్రాలలోని శాసనసభ్యులకు ఓరియెంటెడ్ ప్రోగ్రాంలు నిర్వహించారు. ఈ రెండు రోజుల అవగాహన సదస్సు మీ అందరికి బాగా ఉపయోగపడుతుంది కాబట్టి సభ్యులందరు తప్పనిసరిగా పాల్గొని సభ వ్యవహారాలపై అవగాహన తెచ్చుకోవాలని నా మనవి. గతంలో మాదిరిగా మొక్కుబడిగా ఒకటి రెండు రోజులు కాకుండా ప్రభుత్వం కోరిన విధంగా ఎక్కువ రోజులు సభా సమావేశాలు నిర్వహిస్తాం. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లాగా ఉత్తమ లేజిస్లేటర్ అవార్డు ఇచ్చే అవకాశాన్ని కూడా పరిశీలిస్తాం. ఏర్పాట్లు చేసిన లేజిస్లేచర్ సెక్రెటరి నరసింహా చార్యులకు అభినందనలు తెలిపారు.

**శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.....!**

గత పది సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదు. లేజిస్లేచర్ మీటింగ్ కి పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాకపోవడం శోచనీయం. ఈ కార్యక్రమాలకు రావాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి చేస్తున్నాం . ఉత్తమ ఎమ్మెల్యే, ఉత్తమ ఎమ్మెల్సీ అవార్డులు ఇంక నుండి ప్రతి సంవత్సరం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని ఎక్కువ రోజులు నడిపితే అంత మంచిది . 2014 నుండి కేవలం 4 నుండి 5 రోజులు మాత్రమే సమావేశాలు నడుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం కచ్చితంగా వీలైనన్ని ఎక్కువ రోజులు నడిపించాలని కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో 65 మంది ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

## అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు కు రేణుకుంట్ల శివకుమార్ ఎంపిక



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12: భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ ఏటా అందించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ తను ఎంపికైనట్లు నగరం లోని శివనగర్ కు చెందిన రేణుకుంట్ల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8,9 దిల్లీలో జరిగే 40వ జాతీయ సదస్సులో అవార్డును తీసుకొని ఉండవలిసిందిగా కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల వెళ్లలేదని కానీ తన మాత్రూ సమానులు దేవాదాయ అటవీ పర్యావణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకుంటున్నని అన్నారు. భారతీయ దళిత్, సాహిత్య అకాడమీ దక్షిణ భారత కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ జితేందర్ మను తనకు ఆహ్వానం పంపించినట్లు తెలిపారు. రేణుకుంట్ల శివకుమార్ అంబేద్కర్ భావాలు కలిగి ఎన్నో సమాజానికి మేలు చేసే పనులు చేస్తూ ముందుకు వెళుతూ ముఖ్యంగా దళితుల సమస్యల పట్ల స్పందిస్తూ పరిష్కారం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకొని ప్రజా సేవ చేస్తున్న రేణుకుంట్ల శివకుమార్ నీ మాన్యశ్రీ డాక్టర్ జితేందర్ మను ఈ సందర్భంగా అభినందించారు. ఇంత గౌరవప్రదమైన అవార్డుకు తనని ఎంపిక చేసినందుకు డాక్టర్ జితేందర్ మను కు అవార్డు గ్రహీత రేణుకుంట్ల శివకుమార్ తన ధన్యవాదాలు తెలియజేశారు

## సిల్వర్ క్రౌన్ హైస్కూల్‌లో ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12: గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధి రంగశాయిపేట శివారు బెస్తం చెరువు దగ్గర గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో విద్యార్థులు మంగళవారం నాడు ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామునూరు ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, కృష్ణవేణి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు.

పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత అతిధులతో కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను పరిశీలించి వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా రకరకాల వంటలు తయారు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలిపారు. అలాగే విద్యార్థులు బయటి జంక్ ఫుడ్స్ వంటి ఆహార పదార్థాలు తినకుండా ఇంటి వద్ద తయారుచేసిన పోషక ఆహారాన్ని తినాలని సూచించారు. ప్రిన్సిపల్ కూచన కవిత మాట్లాడుతూ సుమారు 90 రకాల వంటకాలు విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. సాంప్రదాయపర మైనటువంటి వంటలను భుజించడం వల్ల మనిషి ఆరోగ్యంతో పాటు ఎంతో ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ లో ఉత్సహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్, ప్రిన్సిపల్ కూచన కవిత ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఏయంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం

### రైతు సంక్షేమం కోసం మరింత కృషిచేస్తా

### ఏయంసి ప్రమాణ స్వీకరానికి హాజరైన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే,ముఖ్య నాయకులు

బండ్లగూడ జాగీర్ ,డిసెంబర్ 11 వాయిస్ టుడే : గండిపేట్ మండలం నార్సింగి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా కోట వేణు గౌడ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.నార్సింగి మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి సమక్షంలో జిల్లా వ్యవసాయ అధికారి మహమ్మద్ రియాజ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ వేణు గౌడ్, వైస్ చైర్మన్ క్యాతం దశరథ్ యాదవ్,డైరెక్టర్లకు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిసి కట్టుగా పనిచేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కార దిశగా పనిచేయాలని చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లకు సూచించారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్



ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని నూతన పాలకమండలని కోరారు.రాష్ట్ర ముదిరాజ్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ. రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిన పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్క నాయకుడికి న్యాయం చెస్తుందని, ప్రతిపక్ష పార్టీ నేతల రెచ్చగొట్టే మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ అన్నారు. నూతన చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. వ్యాపారస్తులు,నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మన్ విజయ్ బాబు ,రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మణికొండ చైర్మన్ కస్తూరి నరేందర్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి. నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# హామీలు అమలు చెయ్యకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావడం ఖాయం

**ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సిపిఎం**

**కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**




తొర్రూరు, డిసెంబర్ 11 వాయిస్ టుడే : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తోరూర్ మండలం ఖానాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరిక నిర్మూలన మా ఎజెండా, మేము అధికారంలోకొస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల మీద అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం అని నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వాల మెడలు వంచి సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నం చేస్తామని వారి సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారనీ, వాటిని అమలు చేయడంలో అలసత్వం చూపిస్తున్నాయని, వాటితో వెంటనే అమలుపరచకపోతే ప్రభుత్వాలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఈ సందర్భంగా అన్నారు. 57సం. దాటినా వాళ్లకు పింఛన్ ఇస్తానని చెప్పినా కెసిఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్లే పాలయ్యారని వారు అన్నారు. గ్రామంలో అన్ని బజార్లకు కరెంటు స్తంభాలు లేక వీధి దీపాలు రావడంలేదని, కొత్త పెన్షన్లు అమలు కావడం లేదు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. రైతు భరోసా పథకం ద్వారా పెంచి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సంవత్సర కాలంగా అమలు చేయలేదని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని రైతులు ఆగ్రహంతో ఉన్నారని వారు అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు ఉన్నాయి తప్ప, సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వల్ల బజార్లు బురదమయంగా ఉన్నాయని, వర్షాకాలం వస్తే ఇబ్బందిగా ఉందని ప్రజలు ఈ సర్వే సందర్భంగా సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని లేనియెడల ఈ సమస్యలు ఉన్న ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల నాయకులు బొల్లం మమత కొమ్మనబోయిన యాకయ్య దొమ్మటి సోమయ్య, ఎండి మై పాషా, ధరావత్ ప్రవీణ్, సాంబయ్య, శ్రీను, వెంకన్న, గ్రామపార్టీ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వి హెచ్ పి ఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి

ముదిగొండ మండలం డిసెంబర్ 11 వాయిస్ టుడే : వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన వికలాంగుల హక్కుల పోరాట మహిళ జాతీయ అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి సమితి కోర్ కమిటీ చైర్మన్ గోపాలరావు, కో చైర్మన్ అందె రాంబాబు, యం ఎస్ పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరరావు మాదిగ, యం ఎస్ పి ముదిగొండ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, యం ఎస్ పి ముదిగొండ మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ, ముదిగొండ యం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి ఇరుకు రమేష్ మాదిగ, ముదిగొండ యువసేన అధ్యక్షులు నారపంగు జానీ మాదిగ, యువసేన మండల అధికార ప్రతినిధి నారపంగు వాసు మాదిగ ,యంట్రతి నాగరాజు, నారపంగు కిరణ్ మాదిగ లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, టి యు డబ్ల్యూ జే ( ఐజేయు )ర్యాలీ,సి పి కి వినతి పత్రం



ఖమ్మం, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే) టివి9, టివి5 జర్నలిస్టుల పై సినీ నటుడు మోహన్ బాబు ను వెంటనే అరెస్టు చేయాలని , జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని టియు డబ్ల్యూ జే (ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి వినతిపత్రం ను ఖమ్మం సిపి సునీల్ దత్ కి యూనియన్ నేతలు అందజేశారు. మీడియా పై దాడి చేయడం హేయమైన చర్య అని నేతలు పేర్కొన్నారు.

## కబడ్డీలో రాణిస్తున్న మరో యువకిరణం శ్రావణి



ముదిగొండ మండలం డిసెంబర్ 11 వాయిస్ టుడే: కబడ్డీలో రాణిస్తున్న మరో యువకిరణం శ్రావణి71వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఉమెన్స్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్స్ 2024 ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో ఖమ్మం జిల్లా నుంచి సెలెక్ట్ అయి శ్రావణి 7-12-2024 నుంచి 10-12-2024 హైదరాబాద్ ఎల్ బిస్టేడియం లో కబడ్డీ ఆటలు ఆడుతున్నారు అందులో ముఖ్యంగా మన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామానికి చెందిన కట్టకూరి వెంకన్న రేణుక దంపతుల కూతురు కట్టుకూరి శ్రావణి కబడ్డీలో చలాకీగా ముందంజలో దూసుకుపోతుంది అయితే చిన్ననాటి నుంచి ఆటలపై శ్రావణి కి మక్కువ శ్రావణి 15 జనవరి 2013 లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల కర్ణాటక లో ఆడటం విశేషం శ్రావణి ఖమ్మం డిఆర్ఎస్ కాలేజీ లో డిగ్రీ చదువుతోంది అటు ఆటలు ఇటు చదువులో సైతం ముందే ఉంటుంది అని తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు మరియు భర్త వెంకటేష్ ప్రోత్సాహంతో ముందుకు సాగుతుంది ఈ సందర్భంగా శ్రావణి ఇటువంటి ఎన్నో నేషనల్ అండ్ ఇంటర్నేషనలల్స్ ఆడాలని గొప్ప పేరు తీసుకురావాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



ముదిగొండ మండలం డిసెంబర్ 11: బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల న్యూ లక్ష్మీపురం నందు విద్యను అభ్యసిస్తున్న నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బత్తుల మల్లికార్జున రావు మరియు గుండెల అచ్యుత రావు ఇరువురూ కలిసి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను అందజేశారు.. వారికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి**

**వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12: వరంగల్ నగర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని,ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి అయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీ దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు



## గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి**

తొర్రూరు, డిసెంబర్ 11 వాయిస్ టుడే : గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలను పరిశీలించారు. అనంతరం బుధవారం నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నెం సోమిరెడ్డి,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాజీపేట కోసం పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపీ కావ్య

**కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ కోసం ప్రశ్నించిన ఎంపీ**

**బైపాస్ రీ అలైన్మెంట్ జరగాలి**

**కాజీపేటలో అదనపు ఫ్లాట్ ఫామ్ లను ఏర్పాటు చేయాలి**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్, బైపాస్ లైన్ అలైన్ మెంట్, ఫ్లాట్ ఫామ్ ల విస్తరణ తదితర అంశాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో కేంద్ర రైల్వేశాఖ మంత్రిని ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ కావ్య ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు. కాజీపేట లో రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ సమగ్ర ఇంజిన్, కోచ్, వ్యాగన్ ల ఉత్పత్తి యూనిట్ గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర విభజన చట్టం లో ఇచ్చిన హామీ మేరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారా అని ఎంపీ డాక్టర్ కావ్య నేరుగా వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రస్తుతం రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు అన్ని రకాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు గా అభివృద్ధి పరుస్తున్నామని.. కాజీపేట మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లో సమగ్ర కార్యాచరణతో కూడిన పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైల్వే డివిజన్ ఏర్పాటు పై ఎంపీ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో పోలిస్తే ప్రస్తుతం 5 వేల కోట్ల పై చిలుకు నిధులు తెలంగాణ రాష్ట్రానికి రైల్వే పనులకోసం కేటాయించామని రైల్వే అభివృద్ధి విస్తరణ ప్రస్తుతం సునాయాసంగా జరుగుతున్నందున డివిజన్ అంశంపై ఆలోచించటం లేదన్నారు. బైపాస్ రైల్వే లైన్ లు వ్యవసాయ రంగ కార్యకలాపాలకు అవరోధం గా నిలుస్తూ రైతులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎంపీ వివరించగా ఈ అంశంలో గౌరవ పార్లమెంట్ సభ్యురాలు చేయబోయే సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. కాజీపేట స్టేషన్ ఫ్లాట్ ఫామ్ ల విస్తరణ అంశాన్ని ప్రస్తావించగా తాము ఈ విషయంలో జాతీయ కార్యాచరణలో భాగంగా చేపట్టిన అమృత్ తరహా అభివృద్ధిని అమలుపరుస్తున్నామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు.



## IRCTC ఆధ్వర్యంలో మహాకుంభ్ పుణ్యక్షేత్ర యాత్ర

**కాజీపేట మీదుగా భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్**

**జనవరి 19వ తేదీ నుండి 26వ తేదీవరకు ఏడురోజుల పర్యటన**

**వారణాసి, అయోధ్య, ప్రయాగ్రాజ్ సందర్శన**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: త్వరలో జరగనున్న మహాకుంభ మేళా కు IRCTC ఆధ్వర్యంలో 'మహాకుంభ్ పుణ్యక్షేత్ర యాత్ర' పేరుతో భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ ప్రవేశపెడుతున్నట్టు IRCTC అధికారులు తెలియజేశారు. బుధవారం కాజీపేట రైల్వే జంక్షన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో IRCTC అధికారులు మాట్లాడుతూ ప్రతీ పన్నెండు ఏళ్లకు వచ్చే మహాకుంభ మేళా కు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు పాల్గొనే సందర్భంగా రైల్వేశాఖ సికింద్రాబాద్ నుండి 'భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్' ను ప్రారంభించనుందని తెలిపారు. ఈ ట్రైన్ జనవరి 19వ తేదీన సికింద్రాబాద్ లో ప్రారంభమై జనవరి 26వ తేదీన తిరిగి సికింద్రాబాద్ కు చేరుకుంటుందని చెప్పారు. 7రాత్రులు 8రోజులు జరిగే ఈ ప్రయాణంలో అయోధ్య, వారణాసి, ప్రయాగ్రాజ్ పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుందని, ఈ ప్రయాణంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైల్వే అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రయాణికులకు ప్రతిరోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందజేస్తామన్నారు. ట్రైన్ చాలా సెక్యూరిటీ గా ఉంటుందని, ప్రతీ బోగీ లో ఒక అటెండర్ ఉంటాడని తెలిపారు. సికింద్రాబాద్ లో ప్రారంభమయ్యే ట్రైన్ భోనగిరి, ఆలేరు, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, తుని, సామర్లకోట, విజయనగరం మీదుగా ప్రయాణిస్తుందని వారు తెలియజేశారు. IRCTC ద్వారా వెళ్లాలనుకునేవారు IRCTC వెబ్ సైట్ ద్వారా రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు.



## విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన జరగాలి

ఖమ్మం, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే): గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితంలో కనీస సామర్థ్యాలు లేకపోవడం వలన వెనుకబడిపోవడం గమనించానని వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని సంబంధిత ఉపాధ్యాయులు యులు తప్పనిసరిగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు సింగరేణి మండలం లోని భల్లునగర్ జిపిఎస్ పాఠశాలను ఆయన సందర్శించి ఉద్దీపకం వరకు బుక్స్ కు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ వర్క్ బుక్ లోని అంశాలను అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు తీసివేతలు గుణకారాలు బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, సంబంధిత ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా దీనిలోని పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి మరల పిల్లల చేత తోటి పిల్లలకు బోర్డుపై రాయించి చూపెట్టాలని అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్స్ లోని ప్రతి చతుర్వేద ప్రక్రియలు అర్థం చేసుకొని ఆచరణలో పెడుతున్నట్లు తనకు అర్థమవుతున్నదని ఆయన అన్నారు. అయినా ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పిల్లలకు వర్క్ బుక్ లోని అంశాలను మాత్రమే తప్పనిసరిగా గుర్తు చేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం ఉద్దీపకం వర్క్ బుక్స్ లోని చతుర్విధ పదాలు ఇంగ్లీష్ గణితం సంబంధించిన బొమ్మలను విద్యార్థులకు చూపిస్తూ బోర్డుపై రాసి సులభంగా అర్థమయ్యేలా పిల్లల చేత చెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి తహశీల్దార్ కి వినతపత్రం అందజేత

### మండల వ్యవసాయ అధికారి టి.వేణు కి రైతు భరోసా ఇవ్వాలని వినతిపత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు

### యాసంగి సాగుకు రైతు భరోసా ఇవ్వాలి సీపీఎం నాయకులు

### రూ.2 లక్షలు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయాలి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



ముదిగొండ మండలం డిసెంబర్ 11 వాయిస్ టుడే : యాసంగి సాగుకు రైతు భరోసా ఇవ్వాలని రూ 2 లక్షలు ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఏ గ్యారెంటీని అమలు చేయకుండా మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సర్కారు ఏడాది పరిపాలన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. మహిళలకు రూ 2,500,నిరుద్యోగులకు ఉద్యోగాలు, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం అడ్రస్ కూడా లేదని, పెన్షన్లు పెంచి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మాటలతో గారడి చేస్తున్నారని వాసిరెడ్డి వరప్రసాద్ విమర్శించారు.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా,రైతు భరోసా ఇవ్వని యెడల రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం తహసిల్దార్ కె సునీత ఎలిజిబెత్ మరియు మండల వ్యవసాయ అధికారి టి వేణులకు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి కందుల భాస్కరరావు,కోలేటి ఉపేందర్, నాయకులు మందరపు వెంకన్న,మంకెన దామోదర్,రాయల శ్రీనివాసరావు,వేల్పుల భద్రయ్య,పయ్యావుల పుల్లయ్య,ప్రభావతి, సామినేని రామారావు,బండి శేఖర్,కృష్ణసాగరపు సత్యం,పుచ్చకాయల రమేష్,సామినేని మంగయ్య యలమద్ది శ్రీనివాస్,గండు ఉపేందర్,దోమల వెంకయ్య,పుచ్చకాయల లక్ష్మయ్య,హరి,దమ్మల పాటి నాగయ్య,పోలూరి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే ): జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులకు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, గ్రూప్ -2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, ఇద్దరు రీజనల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ -1గా 40 పరీక్షా కేంద్రాలు, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజకుమార్ రీజనల్ కోఆర్డినేటర్- 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడిఓ లను జాయింట్ రూట్ అధికారులుగా, ప్రతి 3 నుంచి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దారులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామని అన్నారు.

ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణ పై పరీక్షా కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం సెషన్ లో 9-30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ లో 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష కేంద్రాన్ని వదిలి ఎవరూ వెళ్ళకూడదని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జ్యూవెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్, మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని , షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సరైన అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు. పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు జాయింట్ రూట్ అధికారులుగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఏసీపీ ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి బి. కళావతి బాయి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓ., తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా రగ్ జోళ్ యాత్రకు వీర నారిమణుల సంఘీభావం

ఖమ్మం, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే ) ప్రజా రగ్ జోళ్ యాత్రకు వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు జిల్లా పరిషత్ సెంటర్ లో సంఘీ భావం ప్రకటించారు. ఈనెల 8వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ప్రారంభమైన ప్రజా రగ్ జోళ్ యాత్ర బు ద వారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సెంటర్ కు చేరుకోగా సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి లు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బీ అర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు స్పందన, త్రివేణీ, భవాని, విజయలక్ష్మి, ఝాన్సీ , సుశీల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోతు బద్రు నాయక్ , నాగేంద్ర, వీరన్న, నాగేశ్వరావు తది తరులు పాల్గొన్నారు.

## దేశంలో పవన ఇంధన శక్తి వెనుకబడి ఉండటానికి గల కారణాలేంటి..?

### లోక్‌సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం , డిసెంబర్ 11 ( వాయిస్ టుడే ): దేశంలో ఇంధన అవసరాలు తీర్చడంలో పవన శక్తి వెనుకబడి ఉండడానికి కారణాలు ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పవన శక్తి ఉత్పత్తి ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..? అని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాధక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీ పాద్ యశో నాయక్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. పవన శక్తి సామర్థ్యం ప్రధానంగా ఎనిమిది రాష్ట్రాల్లో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. 2030 నాటికి 500 %+ఔ% నాన్-ఫాసిల్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రభుత్వం పవన మరియు సౌర శక్తితో సహా అన్ని పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తోంది అని తెలిపారు. 2022లో ఏర్పాటుచేసిన మంత్రిత్వ శాఖ టారిఫ్ నిర్ణయానికి సంబంధించిన ఫీడ్-ఇన్ టారిఫ్ మరియు ఇ-రివర్స్ వేలం పద్ధతులపై నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఇంకా..యూరోపియన్ యూనియన్ సహకారంతో మార్చి 2018లో గుజరాత్, తమిళనాడు తీరంలో ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసిందని తెలిపారు. కొత్త, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం నూతన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతోందని వివరించారు.

# మీడియాపై దాడికి నిరసనగా ఖమ్మంలో జర్నలిస్టుల ర్యాలీ.. సీపీకి ఫిర్యాదు



ఖమ్మం, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే ): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వహించారు.

అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు. జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు. మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని , లేదంటే ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు , రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు.

ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు, అడపాల నాగేందర్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధర్, నర్సింహరావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, పానకాల రావు, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పక్కాగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్. శాంతి కుమారి



ఖమ్మం, డిసెంబర్ -11 ( వాయిస్ టుడే ): ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్, తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఆన్లైన్ ద్వారా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం వీడియో సమావేశం లో పాల్గొని గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సీపీ సునీల్ దత్, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రారంభించు కున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరులోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించా మని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు.

ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగపడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందే దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో ఇందిరమ్మ ఇండ్ల క్రింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు.

జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కోసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కోసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లలో డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు.

డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు ప్రతి విద్యా సంస్థలలో మెనూకు సంబంధించిన వివరాల కూడిన ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు. పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం, తదితర అంశాలపై స్టాఫ్ కు అవగాహన కల్పించాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి పూర్తి చేయాలని, సర్వే వివరాలను ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనివార్య కారణాలవల్ల సర్వేలో పాల్గొన లేని వారు ప్రజాపాలన సేవ కేంద్రాలకు వచ్చి తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, గ్రూప్ 1 %ఁ% గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15, 16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు.

ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాలులో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని, పరీక్ష సమయాలు, గేటు ఏ సమయంలో మూసి వేస్తాం వంటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో సర్వే జరుగుతుందని, 589 గ్రామ పంచాయతీ పరిధిలో 589 మంది, పట్టణ ప్రాంతాల్లో 125 వార్డులకు 125 అధికారులను నియమించి సర్వే చేపట్టామని అన్నారు. జనాభా అధికంగా ఉన్న గ్రామాలు, మున్సిపల్ వార్డులలో అదనపు లాగిన్ లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక అందించామని, అదనపు లాగిన్ రాగానే సర్వేకు సిద్ధం చేసే విధంగా అంగన్ వాడి టీచర్లు, ఇతర సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, అర్డిఓలు, ఎస్.సి.డి. ఓ. కస్తాల సత్యనారాయణ, డి.పి.ఓ. ఆశాలత, బి.సి. అభివృద్ధి అధికారి జి. జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీ బీవీ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం




కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండల్ లో గల కేజీబీవీ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే దీప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సమాచారా హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి లకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి రోజులలో విద్యార్థినులకు విద్యతోపాటు వివిధ చట్టాల పైన అవగాహన ఎంతైనా అవసరమని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉంటాయని వాటి పైన ప్రజా సమాచార అధికారి మరియు సహాయ ప్రజా సమాచార అధికారి మరియు అప్లిట్ అధికారుల వివరాలు ఉంటాయి కాబట్టి ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని ఆయా ప్రభుత్వ కార్యాలయం నుండి నేరుగా దరఖాస్తు చేసుకొని 30 రోజుల గడువులలో సమాచారాన్ని స్వీకరించగల వచ్చు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాది ఈ శ్రీనివాసరావు మరియు తెలంగాణ జోనల్ ప్రధాన కార్యదర్శి పరంకుశం నరసయ్య మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్ హుస్సేన్ మరియు పాఠశాల అధ్యాపక బృందము మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## కరాటే లో బంగారు పతకం సాధించిన విద్యార్థికి మెట్పల్లి ఇందిరానగర్ మాల సంఘం బుద్ధిష్ట్ సొసైటీ సంఘం

### ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యుల సన్మానం...

ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపెట్ టౌన్ లో జరిగిన 4వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన గోరుమంతుల శ్రీకేష్ కరాటే కటస్ విభాగంలో బంగారు పతకం సాధించి సందర్భంగా మెట్పల్లి ఇందిరానగర్ మాల కుల సంఘ పెద్ద మనుషులు కుల సంఘ సభ్యులు బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు ఎస్సీ ఎస్టీ జేఏసీ కోరుట్ల నియోజకవర్గం జేఏసీ సభ్యులు శాలువాతో సన్మానం చేసి అభినందించారు. అట్లాగే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల రాణించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొట్ట రాజేశ్వర్, సొమిడి రాజయ్య, దయ్యా నందయ్య, నిరటి నరేందర్, దయ్య రఘు, బర్ల సాయన్న,హన్మాండ్లు, బడే లక్ష్మణ్, బాల్క శంకర్, కుల సంఘ సభ్యులు సొసైటీ సభ్యులు జెసి సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామనికి SDF నిధుల నుండి మున్నూరు కాపు కుల సంఘానికి 5 లక్షల రూపాయలు మరియు ముదం సంఘనికి 2 లక్షల రూపాయలు విడుదల అయిన ప్రొసిడింగ్స్ ను కుల సంఘ పెద్ద మనుషులు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. అనంతరం మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు..

## జాతీయ సలహాదారులుగా Dr. షర్మిల సంపత్



ఖమ్మం డిసెంబర్ 11 ( వాయిస్ టుడే): రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విస్తరించిన షర్మిళ సంపత్ సామాజిక సేవలు ప్రశంసనీయం.సామాజిక సేవలకు కేరాఫ్ ఆమె.. నిరుపేదలు, అనాధలు, అభాగ్యులు కనిపిస్తే చలించే గుణం ఆమెది.. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలుగా పనిచేసినప్పుడు అపుడు వరించిన అవార్డులు.. విశ్రాంత ఉపాధ్యాయురాలుగా ఉన్న సమయంలో ఆమె సామాజిక సేవే పరమావధిగా భావించి ముందుకు వెళుతూ.. రాజకీయ నేతల, ప్రజల, మన్ననలను పొందుతూ ఓవైపు సేవలను విస్తరింప చేస్తూ.. సోషల్ సర్వీస్ లో రాణిస్తున్న ఆమెకు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో అటల్ భారత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఇండియా సంస్థ సీఈవో దిలీప్. సి. యాదవ్ చేతుల మీదుగా జాతీయ సలహాదారులుగా నియామక పత్రం అందుకున్నారు.. డాక్టర్ షర్మిలా సంపత్ నియామకం పట్ల రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలు మేధావులు విద్యావంతులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు రాజకీయ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు

ముదిగొండ మండలం డిసెంబర్ 11 వాయిస్ టుడే : సీఎం కప్- 2024 క్రీడోత్సవం లో భాగంగా ముదిగొండ మండల కేంద్రంలో మెన్ అండ్ ఉమెన్స్ కు కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ శ్రీధర్ స్వామి మరియు ఎమ్ఈఓ రమణయ్య మండల స్థాయి క్రీడలను ప్రారంభించడం జరిగింది.ఈ క్రీడల్లో ఖో -ఖో (ఉమెన్స్ ) బాణాపురం. 2.మాధాపురం కబడ్డీ (ఉమెన్స్ ):1.మేడిపల్లి 2.బాణాపురంవాలీబాల్(ఉమెన్స్):1.బాణాపురం 2.వల్లభి ఖో -ఖో (మెన్ ): 1.పెద్దమండవ 2.బాణాపురం వాలీబాల్ (మెన్ ): 1.బాణాపురం 2.గోకినెపల్లి.కబడ్డీ (మెన్ ): 1.ముదిగొండ 2.వనంవారి కిస్టాపురం జట్లు విజయం సాధించాయి.5 విభాగాల్లో విజయాలు సాధించి బాణాపురం జట్టు ఓవర్ ఆల్ ఛాంపియన్ గా నిలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ వి. శ్రీనివాస్ బాణాపురం, ఫీజికల్ డైరెక్టర్లు కృష్ణారావు, రవి, అబ్బాస్, దేవి, బాబురావు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకుడు మృతి

### పలువురు రాష్ట్ర సిపిఐ నాయకులు సంతాపం

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 11 : వంగరలో జిల్లా సిపిఐ నాయకుడు మంచాల తిరుపతి అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం రోజున సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మంచాల తిరుపతి స్వగ్రామ%శీ% వంగరలో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబం సభ్యులను పరామర్శించి, ఆయన మాట్లాడుతూ మంచి నాయకున్ని కోల్పోయామని జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి రాష్ట్ర సమితి సభ్యులు ఆదర్శ శ్రీనివాస్ తోట బిక్షపతి పుత్కూరి రాములు కర్రే లక్ష్మన్న బత్తిని సదానందం ఆదరి రమేష్ రావు తిరుపతి బోడ బాలరాజు మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు



## నిత్య అన్నదానానికి రెండు వసంతాలు పూర్తి

### - దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అన్నపూర్ణ సేవాసమితి

జమ్మికుంట డిసెంబర్ 11 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి) లో గత రెండు సంవత్సరాల నుండి అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇట్టి మహత్తర కార్యక్రమం తేది 12.12.2024 నాటికి రెండు వసంతాలు పూర్తి చేసుకుంటుంది. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన దాతలకు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా ఈ మహత్తర కార్యానికి దాతలు ఇంకా ముందుకు వచ్చి ఆ భగవంతుని కృపాకటాక్షాలు పొందగలరని కోరుకున్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

**–ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12: అంతర్జాతీయ మానవ హక్కుల 76వ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర సమావేశాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ కేంద్ర సమాచార హక్కు మాజీ కమిషనర్ నల్సార్ న్యాయ విద్యాలయం డీన్ మాడభూషి శ్రీధర్ హాజరయ్యారు.

ఈ సమావేశానికి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి దాదాపు 22 మంది కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగిందని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలు – హక్కులు సాధించే విధానాలను ప్రతి ఒక్కరికి వివరించి ఆ హక్కులను ఎదురుగా ప్రశ్నించినప్పుడే మనకు మనం చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని అన్నారు. మానవ హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని సామాజిక హక్కుల పరిరక్షణకు




ప్రతి ఒక్కరు కృషిచేసి మానవ హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల కార్యకర్తలు అంటే ప్రభుత్వానికి సమాజానికి, వ్యతిరేకం కాదు అనే భావన ఉండకూడదని, సమాజంలో రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయబడిన సమాచార హక్కు చట్టాన్ని సద్వినియం చేసుకొని న్యాయం కోసం పోరాడడమే జాతీయ మానవ హక్కుల పోరాటమని మానవ హక్కుల పరిరక్షణ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) లో పని చేయడానికి కలిసి రావాలని ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్లు భేతి విశ్వబంధు (భాస్కర్), భూక్య బద్రు, జిల్లా సెక్రటరీలు పసుల అశోక్ కుమార్, కొడకండ్ల శ్యామ్, గాదగోని బిక్షపతి, బాదావత్ వీరు, జిల్లా మహిళా సెక్రెటరీ బండి విజయ, జిల్లా ఈసీ మెంబర్లు మద్దెల శ్యాం కుమార్, కాసుల లక్ష్మణాచారి, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు, చెన్నారావుపేట మండలం మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, మండల జనరల్ సెక్రెటరీ కారుపోతుల శ్రీదేవి, మండల మహిళా సెక్రెటరీ పింగిలి రూప, నర్సంపేట పట్టణ కార్యదర్శి గోపగాని నాగరాజు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

కోదాడ ,నడిగూడెం: డిసెంబర్ 11(వాయిస్ టుడే ప్రతినిధి). నడిగూడెం మండల కేంద్రంలో గల కొల్లుకోటయ్య ఫంక్షన్ హాల్ లో బుస్సా మహేష్ కూతురి వివాహ వేడుకల్లో కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ , జర్నలిస్టులు, పోగ్రెసి జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్ల నర్సిరెడ్డి, మైనార్టీ జిల్లా నాయకులు ఖలీల్ అహమ్మద్,.నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్,. పోలంపల్లి వెంకన్న ,మండల నాయకులు బొల్లం శీను ,మేకల వీరబాబు, తంగేళ్ల లింగయ్య , కన్నీబోయిన మురళీకృష్ణ, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు వివిధ పార్టీల నాయకులు జర్నలిస్టులు జన్మిక్ సంఘం నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.




## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: టీయూడబ్ల్యూజే (ఐజేయు) కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై చేసిన దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ధర్నా చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ మోహన్ బాబు ఇంటి ముందు ఆయన కుమారుడు మంచు మనోజ్ గొడవ జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు కవరేజ్ కి వెళ్లారని తెలిపారు. ఆక్రోషానికి గురైన మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. దాంతో రంజిత్ అనే టీవీ9 జర్నలిస్టుకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. రంజిత్ తో పాటు మరో ఇద్దరికి గాయాలు కావడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడ్డ మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వమే వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టి యు డబ్లూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పట్నంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆబిద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రజాక్, శ్రీకాంత్, రామేశ్వర్ ముధాం శంకర్,శివ, చక్రధర్ యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.




## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 535 గ్రామ పంచాయతీలు, 4686 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 4697 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2025 ప్రకారం . జుక్కల్ నియోజక వర్గంలో 14043, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 14,319, కామారెడ్డి నియోజక వర్గంలో 23,352 క్లెయిమ్స్ రావడం జరిగాయని తెలిపారు. ఈ నెల 24లోగా క్లెయిమ్స్ ను 0అరిస్కరించాలని తెలిపారు. 6 జనవరి 2025 రోజున ఫైనల్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ అన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ నియోజకవర్గం నకు ఈ నెల 9 నాటికి అందిన క్లెయిమ్స్ ను పరిశీలించి డిసెంబర్ 25 లోగా డిస్పోజ్ చేయడం జరుగుతుందని, డిసెంబర్ 30 న ఫైనల్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఆకుల శ్రీనివాస్‌ను మున్నూరు కాపు మిత్రుల సిండికెట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. పూలమాలు, శాలువతో సత్కరించారు. జ్ఞాపికను అందజేశారు. జిల్లాలోని మున్నూరు కాపుల అభ్యున్నతికి కృషి చేస్తామని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్, సభ్యులు రంజిత్‌మోహన్, డాక్టర్ మారుతి, ఆకుల గోపి, కే. మారుతి, నరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకులంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: కామారెడ్డి జిల్లాలోని గాంధారి ఏకలవ్య గురుకులంలో పని చేయుటకు ఔట్ సోర్సింగ్ పద్ధతిన కాటరింగ్ అసిస్టెంట్ (01), మెస్ హెల్పర్ (05), శానిటేషన్ (02), ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ (01), చౌకిదార్ (01), గార్డెనర్ (01), స్టాఫ్ నర్స్ (01) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కేటరింగ్ విభాగంలో డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మెస్ హెల్పర్, శానిటేషన్ కోసం 10 వ తరగతి, ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టుకు 10 వ తరగతితోపాటు ఐటిఐ లేదా పాలిటెక్నిక్, స్టాఫ్ నర్స్ కొరకు బీఎస్సీ నర్సింగ్/జీయన్ఎం రెండున్నర సంవత్సరాలు అనుభవము వుండాలన్నారు. అలాగే కనీసం 50 పడకల ఆసుపత్రి లో ఒక సంవత్సరంపాటు పని చేసిన అనుభవం వుండాన్నారు. దరఖాస్తులను ఈ నెల 14 లోపు గాంధారిలో ఏకలవ్య గురుకులంలో సమర్పించాలని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కామారెడ్డి జిల్లాలో పదవ తరగతి పూర్తి చేసిన బోనాఫైడ్ గల అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా నియామకాలు చేస్తామన్నారు. ఇవి పూర్తి తాత్కాలిక పోస్టులని, రెగ్యులర్ ఉద్యోగుల నియామకం కొరకు ఇది వరకే నోటిఫికేషన్ విడుదలైందన వీరి తొలగింపు క్షణంలోనైనా జరగవచ్చన్నారు. పూర్తి వివరాలకు గాంధారి ప్రిన్సిపాల్ నెంబర్ 8005545951 సంప్రదించాలన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్‌బాబును అరెస్ట్ చేయాలి

**భద్రాద్రి జిల్లాలో జర్నలిస్టుల నిరసన**




భద్రాచలం, డిసెంబర్ 11 (వాయిస్ టు డే ): మీడియా ప్రతినిధులపై దాడి చేసి విచక్షణా రహితంగా వ్యవహరించిన సినీ నటుడు మంచు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా వ్యాప్తం గా జర్నలిస్ట్ లు భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ 9 జర్నలిస్ట్ రంజిత్, టీవీ 5 కెమెరామెన్ సూర్యం, ఈటీవీ కంట్రిబ్యూటర్ లపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసిన ఘటనను ఖండిస్తూ జర్నలిస్ట్ యూనియన్ల నేతలు, పలువురు జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు ధరించి భారీ నిరసన చేపట్టారు. కేంద్రం స్పందించి ఆయన కు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నటుడు మోహన్ బాబు, వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేసారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలని, ఆయనపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జిలు, నిరశన బ్యానర్లు తో జర్నలిస్టు ల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదం తో ర్యాలీ లు నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ప్రాంతాల్లో జర్నలిస్టులు ఐక్యం గా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భద్రాచలం లో జర్నలిస్ట్ జెఎసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవో దామోదర్ కి వినతి పత్రం సమర్పించారు. ర్యాలీ ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు బివి రమణా రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (%ఔజీఖీ%) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి, టీయూడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు సోముల గిరి ప్రసాద్, వివిధ పత్రికల్లో, చానల్లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులు కాకరాల శర్మ, కుప్పాల నాగ రాజు, పిల్లి రాజు, సత్యానంద్, శ్రీహరి, కాటా సత్యం, దిలీప్, నాగేశ్వరరావు, బాబు, బి. రంజిత్ కుమార్, రాజా కిరణ్ , బెల్లంకొండ పుష్ప గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు ద్విచక్ర వాహనాల నేరగాళ్లు అరెస్ట్

## 11 లక్షలు విలువైన 29 వాహనాలు స్వాధీనం

రాజమహేంద్రవరం, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): చెడు వ్యసనాలకు బానిసలు అయిన నలుగురు వ్యక్తులు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇంటి బయట పార్క్ చేసిన వాహనాలను దొంగిలిస్తూ వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడయింది. పోలీసులు అరెస్టు చేసిన నలుగురు వ్యక్తుల దగ్గర నుంచి, సుమారు 11 లక్షల 60 వేల రూపాయల విలువచేసే 29 ద్విచక్ర వాహనాలు పోలీసు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డి.ఎస్.పి (సెంట్రల్ జోన్) కే. రమేష్ బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం, చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో మోటార్ సైకిల్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పర్యవేక్షణ లో దొంగతనాల నియంత్రణకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా డి.ఎస్.పి( సెంట్రల్ జోన్) రమేష్ బాబు



అద్వర్యంలో, ఇన్స్పెక్టర్( త్రీ టౌన్) వి. అప్పారావు, సబ్ ఇన్స్పెక్టర్ వి. అప్పలరాజు,హెడ్ కానిస్టేబుల్స్ టి. లోవకుమార్, యం. వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్స్ విజయ్, పవన్ మరియు కె. శ్రీనివాసరావు లు బుధవారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాతేరు గామన్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు చక్ర వాహనాలపై వస్తుండగా వారిని పోలీసులు ఆపి విచారించగా ద్విచక్ర వాహనాల నేరాల గురించి బయటపెట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తేజ,ముగ్గురు (చట్టంతో సంఘర్షణ పడిన బాలురు) నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.శ్రీరామ్ అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు కలసి 29 మోటార్ సైకిళ్ళ ను దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకుని మోటార్ సైకిల్ లను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

# పివికే5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 11: బుధవారం న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పివికే5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్దవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు బుధవారం న కొత్తగూడెం ఏరియాలోని పివికే.5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్, పివికే.5 ఇంక్లైన్ మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్), బి. శివ కేశవరావు, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ శ్యాం ప్రసాద్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్. నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్.కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి గోవర్ధన హరీష్ , ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ పదాన్ని ఉచ్చరించే అర్హత బి ఆర్ ఎస్‌కు లేదు

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11: తెలంగాణ పదాన్ని ఉచ్చరించే అర్హత బి ఆర్ ఎస్ నాయకులకు లేదని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దొరల దొరసాన్ని తీసుకొచ్చి తెలంగాణ తల్లి అంటే ఎలా సాగుతుందని, తెలంగాణకు నిలువెత్తు నిదర్శనం గా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ కు పంపిస్తామని మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులకు హెచ్చరిస్తున్నాం. దొరల దొరసానిని గడియలకే పంపిస్తామని, లిక్కర్ స్కామ్ నుండి తప్పించడానికి బిడ్డ కోసం బి ఆర్ ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, తెలంగాణ పదాన్ని మార్చారని అలాంటి మీకు తెలంగాణ పదాన్ని ఉచ్చరించే అర్హత లేదని హెచ్చరించారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ ప్రతిరూపమే నేటి తెలంగాణ తల్లి అని అన్నారు. కాళేశ్వరం పై దోచుకున్న దొంగ డబ్బుతో జలసాలాడుతున్న మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తస్మాత్ జాగ్రత్త, ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా అని హెచ్చరించారు.



## పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

అనకాపల్లి, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డి సి హెచ్ ఎస్ ఎస్. శ్రీనివాస రావు సహకారం తో పోలీసు సిబ్బందకి బుదవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా వివిద పని ఒత్తిడుల తో సతమతమౌతున్న తరుణంలోవారి ఆరోగ్య సమస్యలు అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం ఈ ఉచిత మెడికల్ చెకప్ ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీపీ, షుగర్,ఈసీజీ మరి కొన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ సిఐ టి. వి.విజయ్ కుమార్ , అనకాపల్లి ట్రాఫిక్ సిఐ శ్రీ ఎం. వెంకటనారాయణ , అనకాపల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీమతి టి. లక్ష్మీ మరియు అనకాపల్లి టౌన్ ఎస్ఐ వి. సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియాపై మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాయి

### వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి డిశంబర్11:సినీ నటుడు మంచు మోహన్ బాబు మీడియా పై చేసిన దాడిని మంగపేట వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు తీవ్రంగా ఖండించారు.మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ లకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలి అన్నారు.మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదన్నారు.ఎంతటి వారైనా మీడియాపై దూర్భాషలాడినా దాడికి పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు ఈ కార్యక్రమం లో మీడియా ప్రతినిధులు జానపట్ల జయరాజు,చెట్టుపల్లి స్నేహ కుమార్,పోలూరి సంతోష్, పొలసాని శ్రీనివాస్ రెడ్డి, ఉగ్గమల్ల గణేష్,ఈసంపెల్లి సురేందర్, గడ్డం ప్రశాంత్, మైప శంకర్,హజారుద్దీన్,బోడ ప్రవీణ్, పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీల నియామకం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో వివిధ బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బడుగు జాంగిర్ రావడం జరిగింది వీరి సమక్షంలో పట్టణంలోని 14 బూతుల గాను 11 బూతు అధ్యక్షుల నియామకం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రతి బూతు నుండి పది మంది సభ్యులు వచ్చి అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి పట్టణ ఉపాధ్యక్షులు బందరు మల్లేష్ గౌడ్ బోడ రాధా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగ రేఖ సీనియర్ మహిళా నాయకురాలు బొమ్మగాని రాజమణి పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్ బొజ్జ శివ గోగి కార్ శివ సాయి శివరాత్రి శ్రీశైలం కర్ర లక్ష్మయ్య గోపాల ప్రవీణ్ పబ్బాలు మహేందర్ వాల్మీకి అజయ్ నల్ల వాసుదేవ రెడ్డి ఆకుల దేవేందర్ గుల్లపల్లి వినోద్ కాలూరి విజయ్ బూడిద నవీన్ బోడ బుచ్చిబాబు పలుగుల సురేష్ కర్రే శ్యామ్ సుధ గాని శివ భీమ గాని శ్రీకాంత్ సంద ప్రవీణ్ గాదె వంశీ కంసాని చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల 27వ వార్శికోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 11: జూలూరుపాడు మండలకేంద్రంలో ని సాయి ఎక్సెలెంట్ పాఠశాల 27వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రోడ్డు,భవనాలు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సాయి ఎక్సెలేంట్ పాఠశాల వ్యవస్థాపకులు గొల్లమందల రమేష్, ప్రధానోపాధ్యాయులు శారద ,ముఖ్య అతిథులుగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సాయి ఎక్సలెంట్ పాఠశాల వార్షకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషకరమని సాయి ఎక్సలెంట్ స్కూల్ మొట్ట మొదటి సారిగా ముగ్గురు విద్యార్థులతో ప్రారంభించి ఇప్పుడు 1000 మంది విద్యార్థులు చదువు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు విద్యార్థులు, నవోదయ,గురుకుల పాఠశాల కొంచింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షల్లో ఎక్కువ సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధతో అభ్యసించి ప్రతి విద్యార్థి కూడా భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని, అంతేకాకుండా సాయి ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం కూడ ప్రస్తుత, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సాంకేతిక విద్యను అభ్యసించాలని సూచిస్తూ, ఇదే స్ఫూర్తి తో ఈ సంవత్సరం కూడా విద్యార్థులు పోటీ పరీక్షలలో మరిన్ని సీట్లు సాధించే విధంగా కోచింగు ఇవ్వాలని తెలిపారు.



## జగిత్యాల జిల్లా గొల్లపల్లి మం.మల్లన్నపేట ZPHS ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి రాము

ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో డీఈఓ మాట్లాడుతూ.. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఒక ప్రణాళిక రూపొందించుకొని బాగా కష్టపడి చదివి 10 జీపీఏ సాధించే విధంగా కష్టపడాలని కోరారు. తదనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అలాగే డిసెంబర్ నెలాఖరు లోపు సిలబస్ కంప్లీట్ చేసి రివిజన్ స్టార్ట్ చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సెక్టోరల్ అధికారులు కొక్కుల రాజేష్,చిప్ప సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు గొల్లపల్లి మండల విద్యాధికారి జమున, ఉపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి,కరుణాకర్, సుధాకర్,రాజేశం,బాలచంద్రుడు, కుమారస్వామి,చంద్రశేఖర్,శరత్ చందర్,విజయ,స్రవంతి, రాజనర్సయ్య పాల్గొన్నారు.తదనంతరం నెట్ బాల్ పోటీల్లో జాతీయస్థాయికి అర్హత సాధించిన మల్లన్న పేట పాఠశాల 8వ తరగతి విద్యార్థిని జాహ్నవిని జిల్లా విద్యాధికారి అభినందించారు. పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన జిల్లా విద్యాధికారి రాము ఉపాధ్యాయులందరూ శాలువా కప్పి సన్మానం చేశారు.

## పచ్చని చెట్లే పర్యావరణానికి రక్ష

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్




భద్రాచలం, డిసెంబర్ 11 (వాయిస్ టు డే ) భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో బుధవారం విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. పచ్చదనం ను పెంపొందించడం లో భాగంగా కళాశాల ప్రాంగణమునందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె . జాన్ మిల్టన్ పేర్కొన్నారు. పచ్చని చెట్లే పర్యావరణానికి శ్రీరామరక్ష గా నిలుస్తాయని. ఆయన అన్నారు. రోజురోజు కి పర్యావరణ సమతుల్యం దెబ్బతినీ పలు రకాల అనర్థాలను ప్రజలు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా మొక్కలు నాటుతూ వాటిని పరిరక్షించాలని అన్నారు. మొక్కలు నాటడం, వాటిని పెంచడం, సంరక్షించడం విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, గ్రీన్ భద్రాద్రి ప్రతినిధి డాక్టర్ భూపతి రావు విద్యార్థులతో పాటు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీలా, అధ్యాపకులు హిమజ, డాక్టర్ నాగ సమీరా, డాక్టర్ రాఘ సుమ, డాక్టర్ శ్రీను, సుధాకర్, డాక్టర్ కిరణ్ కుమార్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జీవనభృతి అందించాలని ధర్నా

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 11 కామారెడ్డి టౌన్: బీడీ కార్మికులకు పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేసి, ఆంక్షలు లేకుండా రూ.4,016 జీవనభృతి అందించాలని బీడీ కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద బీఎల్‌టీయూ, శ్రామికశక్తి తెలంగాణ బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా జీవనభృతి అమలు చేయడం లేదన్నారు. వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బహుజన మహిళ సంఘం జిల్లా నాయకురాలు లక్ష్మి, బీడీఎస్ఎఫ్ నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సాయిరాంపుర కాలనిలోగల శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన 28మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం అమెరికా నాసా వారిచే నిర్వహించే స్పేస్ లో ఎలా జీవించడం అనే ప్రాజెక్టు రూపకల్పన చేయనున్నారు.. ఇందులో భాగంగా కోరుట్ల పట్టణ SI శ్రీ కాంత్ హాజరై నాసా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలను కనుగక్కోవలని కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రేణుక మాట్లాడుతూ..... నాసా ప్రోగ్రామ్ అనేది 6వ తరగతి నుండి సైంటిఫిక్ నాలెడ్జ్ ను అందించే గొప్ప కార్యక్రమం అని అన్నారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం రాజు,కో ఆర్డినేటర్ నాగరాజ్,అకాడమిక్ డీన్ రాజశేఖర్,సి.బ్యాచ్ ఇంఛార్జి అనిల్,నాసాఇంఛార్జి సంతోష్ మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు..

## క్రీడా ప్రాంగణం శుభ్రం చేయించిన మాజీ ఉపసర్పంచ్ పుట్టల శ్రీనివాస్



వేములపల్లి డిసెంబర్ 11 (వాయిస్ టుడే): నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లోని క్రీడా ప్రాంగణం చెట్ల మొక్కలతో విపరీతంగా పెరగడంతో చలించిన వేములపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు పుట్టల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో శుభ్రం చేయించడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దీన సుజాత, అధ్యాపక సిబ్బంది, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ అమరారపు తిరుమలేష్, రామ కమలహాసన్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### సీఎం కప్ టోర్నమెంట్స్ ప్రారంభం

### క్రీడలకు బడ్జెట్ లోనూ నిధుల కేటాయింపు

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-11(వాయిస్ టుడే) : సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో బుధవారం మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్స్ ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,గ్రామస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్స్ ను నిర్వహిస్తుందన్నారు.స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడు అయిన సీఎం రేవంత్ రెడ్డి క్రీడల ప్రోత్సహించేందుకు ప్రత్యేకించి ఒక యూనివర్సిటీని నెలకొల్పనున్నారని చెప్పారు.గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని క్రీడలకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో ఎందరో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని ఇదే పరంపరను కొనసాగించాలని ఆయన స్థానిక సీనియర్ క్రీడాకారులను కోరారు. ఇందులో భాగంగా జూనియర్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు స్మారకార్థం తెలంగాణ స్థాయి టోర్నమెంట్స్ ను నిర్వహించనున్నట్టు ఆయన క్రీడాకారుల మధ్య ప్రకటించారు. తాను స్వయంగా బాధ్యతతో ఈ టోర్నమెంట్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డివైఎస్ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎంపీడీవో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..